# డెఫాయిల్‌తో నీరు కలుషితం..
# తాగిన 7 గొర్రెలు మృతి



**గొర్రెల కాపరులు తమ బాధను వ్యక్తం చేశారు...**

**మా జీవనాధారం గొర్రెలపై ఆధారపడి ఉంది.**

**కలుషిత నీరు తాగి మా గొర్రెలు చనిపోయాయి**

**కంపెనీదే బాధ్యత నష్ట పరిహారం ఇవ్వాలి**

**చేవెళ్ల పోలీసు యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలి**



డైలీ రిపోర్ట్ 14 సెప్టెంబర్ చేవెళ్ల : బారి ట్రక్కుల్లో వినియోగించే డెఫాయిల్ నీటిలో కలువగా, ఆ కలుషిత నీటిని తాగిన గొర్రెలు 10 నిమిషాల వ్యవధిలోనే అక్కడిక్కడే మృత్యువాత పడ్డాయి. ఈ సంఘటన చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లి గ్రామ శివార్లలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పావని లైన్స్(ట్రాన్స్ ఫోర్ట్)కంపనీ లప్పం ఫ్యాక్టరీకి ఎదురుగా ఉంది. ఇక్కడ భారీ ట్రక్కులకు గ్రీజ్, ఫంక్షర్లు, డెఫాయిల్ నింపుతారు. అయితే ట్రక్కుల్లో డిఫాయిల్ నింపే క్రమంలో లీకై ఆ ప్రాంతంలో వర్షపు నీరు నిల్వ ఉన్న గోతుల్లోకి పారింది. డెఫాయిల్ గోతిలో నీటితో కలుషితం ఐయింది. కాగా అటుగా వస్తున్న గొర్రెల మంద ఆ గోతి వైపు వెళ్లి నిల్వ ఐన కలుషిత నీటిని త్రాగాయి. 10 నుంచి 15 నిమిషాల వ్యవధిలోనే 7 గొర్రెలు కాళ్ళు కొట్టుకుని మృత్యువాత పడ్డాయి. గొర్రెల కాపరులు నారాయణ పేట జిల్లా బండగొండ గ్రామానికి చెందిన వారు. గొర్రెలను మేపుకుంటు వీరు సంచార జీవితం గడుపుతారు. అంజిలప్ప యాదవ్(4), లచ్చప్ప యాదవ్(3) మొత్తం 7 గొర్రెలు మరణించాయి. వీటి విలువ సుమారు రూ.ఒక లక్ష వరకు ఉంటుంది. యాజమాన్యం బాధితులు నిలదిస్తే బెదిరించారు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించి పిర్యాదు చేశారు. బాధిత గొర్రెల కాపారుల పిర్యాదు మేరకు పావని లైన్స్ యాజమాన్యం పై సీఐ భూపాల్ శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నష్ట పరిహారం ఇప్పించాలని బాధిత గొర్రెల కాపారులు ఆవేదన వ్యక్తం చేస్తూ.. కంటతడి పెడుతున్నారు.

**సామాజిక కార్యకర్త - నరేష్ గౌడ్**

గొజ్జెల మృతికి కారణమైన సంబంధిత కంపనీ పైన చట్ట ప్రకారం తగిన చర్య తీసుకొని, గొజ్జెల యజమానికి తగిన నష్టపరిహారం ఇప్పించాలని స్తానిక సిఐ మనవి చేశారు.



## ఎస్సై కి సన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కొండాపూర్ సెప్టెంబర్ 14(డైలీ రిపోర్ట్):** కే టి దొడ్డి మండలం ఎస్సై కి సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులుకే టి దొడ్డి మండలానికి కొత్తగా బాధ్యతలు తీసుకున్న సందర్బంగా ఎస్సై శ్రీనివాస్ ను సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య సీనియర్ నాయకులు టీ మాశప్ప, పాగుంట అధ్యక్షులు ఆంజనేయులు, ఈర్లబండ అధ్యక్షులు హన్మంతు, గోపి పాల్గొన్నారు.

## డా. కొప్పుల విజయ్ కుమార్ కు అరుదైన గౌరవం

**" వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " లో చోటు దక్కించుకున్న కొప్పుల విజయ్ కుమార్**



శంకర్‌పల్లి: సెప్టెంబర్ 14: (డైలీ రిపోర్ట్): సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ కు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. శనివారం సెప్టెంబర్ 14 వ తేదిన ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో, బెంగుళూరులోని సేవా సదన్ ఆడిటోరియంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రియాలిటీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఛైర్మన్ డా. రాబర్ట్ ఇమ్మన్యుయేల్, డిప్యుటీ ఛైర్మన్ డా. శ్రీనివాస్, ప్రెసిడెంట్, డా. ఏ. పి. శ్రీనాథ్, ఇంటర్నేషనల్ టెక్నీకల్ ఆఫీసర్ అనంతన్ కుపుసామి, డైరెక్టర్ డా. ఆర్. సెల్వం చేతుల మీదుగా అత్యంత విలువైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను డా. కొప్పుల విజయ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్బంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రియాలిటి ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ, న్యూఢిల్లీ వారి ద్వారా సెప్టెంబర్ 14 న బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో " వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను చేసిన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు, న్యాయ సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తించి 16 దేశాల కమిటీ సభ్యుల ద్వారా తనను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇంతటి గొప్ప అవార్డు రావడానికి తానకు ఎన్నో శ్రమలు, ఇబ్బందులు, భాదలు ఎదురైనా, వాటిని తట్టుకొని నిలబడి, సామాజిక, న్యాయ సేవల్లో అలుపెరగని పోరాటం చేయడమే ఇందుకు కారణం అన్నారు. మనము చేసే మంచి పనులే మనకు మార్గదర్శకాలు అని అన్నారు. నా వెంట కష్ట, సుఖాల్లో తోడుగా ఉన్న నా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ, నాన్నలు ప్రోత్సాహం, సహకారం చాలా ఉందని అన్నారు. ఈ అవకాశం రావడానికి సహకరించిన న్యాయ విభాగం మిత్రులకు, అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు..

## శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



రఘునాథపల్లి, సెప్టెంబర్ 14 (డైలీ రిపోర్ట్): రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు, అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రఘునాథపల్లి ఎస్సై నరేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పేర్ని ఉషా రవి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు నీలం యువరాజు. BRS నాయకుడు గూడ కిరణ్ కుమార్ పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక యూత్ నాయకులు పెర్నె అనీల్, సాయికృష్ణ, కార్తీక్, విజయ్ ,లెనిన్ ,రాజు,రవి, రాజయ్య ,గుండా సునిల్, కార్తీక్ కలగుర్రీ బానుచందఏర్, బాలకృష్ణ చింతకింది రాజేశ్, పెల్లిమెలి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో హిందీ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు






**శంకర్పల్లి సెప్టెంబర్ 14:(డైలీ రిపోర్ట్):** ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పెడెంట్ సంజిత్ కుమార్ మాట్లాడుతూ హిందీ దివస్ ఏటా 14 సెప్టెంబర్‌న దేశం ఘనంగా జరుపుకుంటుంది. ఈ రోజునే దేవనగిరి లిపి నుంచి తీసుకుని భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడం జరిగింది. భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడంలో ఎనలేని కృషి చేసిన బియోహార్ రాజేంద్ర సింహ పుట్టిన రోజు కూడా సెప్టెంబర్ 14న కావడం విశేషం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22 భాషల్లో హిందీని అధికారిక భాషగా గుర్తించడం జరిగింది. హిందీ భాషను ఈ రోజున గౌరవించుకోవడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా పలు సంస్కృతులకు చెందిన పండగలను కూడా ఈ రోజు పాటిస్తారు. హిందీ సాహిత్యాన్ని ఒక వేడుకలా నిర్వహిస్తారు. సెప్టెంబర్ 14వ తేదీన రాజ్‌భాష కీర్తి పురస్కార్, రాజ్‌భాష గౌరవ్ పురస్కార్ అవార్డులను హిందీ భాష కోసం విశేష కృషిని చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు ప్రదానం చేస్తారు. అని విద్యార్థులకు హిందీ దివాస్ యొక్క చరిత్ర వివరించారు......ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, మరియు విధ్యార్థులు పాల్గొన్నారు... ఇట్టి కార్యక్రమంలో హిందీ బోధించే ఉపాధ్యాయులకు సన్మానం చేసి గౌరవించారు.



## జిల్లా స్థాయి ఉత్తమ స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికైన కార్వాకుల కృష్ణవేణి రవికుమార్ ను సన్మానించిన శంకర్‌పల్లి మహిళలు

శంకర్‌పల్లి: సెప్టెంబర్ 14: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ క్యాటగిరిలో జిల్లా ఉత్తమ స్కూల్ అసిస్టెంట్ గా పట్టణానికి చెందిన కార్వాకుల కృష్ణవేణి రవికుమార్ ఎంపికైంది. శనివారం పట్టణానికి చెందిన మహిళలు కృష్ణవేణిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణానికి చెందిన కృష్ణవేణికి జిల్లా ఉత్తమ అవార్డు రావడం ఎంతో గర్వ కారణం అని మహిళలు కొనియాడారు.

## గోపులారం గ్రామంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్




శంకర్‌పల్లి: సెప్టెంబర్ 14: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మండలం గోపులారం గ్రామంలో నెలకొల్పిన వినాయకుని మండపంలో మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేసినటువంటి యువత ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## అలంఖాన్ గూడ గ్రామంలో ఏర్పాటుచేసిన గణపయ్యను దర్శించుకున్న...

## చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్

**శంకర్ పల్లి సెప్టెంబర్ 14:(డైలీ రిపోర్ట్):** శంకర్ పల్లి మండల అలంఖాన్ గూడ గ్రామంలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన. వినాయకుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నేశ్వరుని దగ్గర పూజ కార్యక్రమం నిర్వహించిన కందూరి మాధవి శ్రీనివాస్ గౌడ్ దంపతులను, అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులను అలంఖాన్ గూడా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సన్మానించారు. అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచే గణనాథునికి సేవ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ప్రతి దైవ కార్యములను ముందుంటారని రాబోయే రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ గణనాథుని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అన్నదాత కందురి మాధవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గణపయ్యకు పూజ చేసుకునే అవకాశం నాకు కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, బద్దం కృష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శరత్ రెడ్డి, నజరుద్దీన్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, గ్రామ ప్రజలు, గ్రామ మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శివాజీ యూత్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్





**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 14:):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి క్రిస్టల్ వెంచర్ కాలనీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశునికి చేయగల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివాజీ యూత్ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, నసిరుద్దీన్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, బిజెపి యూత్ లీడర్స్ సాయి కిరణ్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, సాయి తిలక్, సాయి రెడ్డి, చందు, ముఖేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**శంకర్ పల్లి అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో ఘనంగా వినాయక నిమర్జనం కార్యక్రమం.......**

మున్సిపల్ పరిధిలోని 15వ వార్డ్ అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో గణనాథుని నిమజ్జనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ కాలనీలోని ఉన్నటువంటి, ప్రజలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆ గణనాథుని ఊరేగింపులో పాల్గొని విజయవంతం చేశారని వాళ్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణనాథునికి భక్తిశ్రద్ధలతో, మరియు ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించి గణపతి నిమజ్జనాన్ని నిర్వహించుకోవాలని వాళ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద నగర్ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన శంకర్‌పల్లి మాజీ ఎంపిటిసి బిసొల్ల అశోక్ కుమార్

**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 14: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రెండవ వార్డు వివేకానంద నగర్ కాలనీలో నెలకొల్పిన వినాయకుని మండపంలో శంకర్‌పల్లి మాజీ ఎంపిటిసి బిసొల్ల అశోక్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ వార్డు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మణి గార్డెన్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శేఖర్, మధు, శ్రీనివాస్, రవి కాలనీవాసులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో ఘనంగా వినాయక నిమర్జనం కార్యక్రమం.......


మున్సిపల్ పరిధిలోని 15వ వార్డ్ అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో గణనాథుని నిమజ్జనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ కాలనీలోని ఉన్నటువంటి, ప్రజలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆ గణనాథుని ఊరేగింపులో పాల్గొని విజయవంతం చేశారని వాళ్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణనాథునికి భక్తిశ్రద్ధలతో, మరియు ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించి గణపతి నిమజ్జనాన్ని నిర్వహించుకోవాలని వాళ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి కి సంతాప సభ



**కంది ,డైలీ రిపోర్ట్:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ కంది మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి గారు శ్వాస కోశ వ్యాధితో మరణించడం బాధాకరం అని,ఆయనకు సిపిఎం కంది మండల కమిటీ సంతాపం తెలియజేస్తుందని అన్నారు. వారి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని,పార్లమెంటు లో ప్రజాసమస్యలు ప్రస్తాయించటం,దేశంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు ప్రస్తావించటంలో ప్రముఖ పాత్ర పోషించారను కొని ఆడారు. ఏచూరి గారు ఇచ్చే సూచనలు పాలక, ప్రతిపక్షాలకు దిక్షూచిగా ఉండేదని,వారి మరణం దేశ ప్రజలకు తీరనిలోటనీ అన్నారు. 22 సంవత్సరాలకే ఉద్యమంలో అడుగుపెట్టి తన జీవిత కాలమంతా ప్రజా శ్రేయస్సు కొరకే కేటాయించినటువంటి మహోన్నత నేత మన ముందు లేదని కొనియాడారు.తాను బ్రతికినంత కాలం ప్రజా శ్రేయస్సు కోసం కృషిచేసి, మరణించిన తర్వాత తన భౌతిక దేహాన్ని మెడికల్ విద్యార్థుల పరిశోధన కొరకై ఆయన కోరిక మేరకు ఎయిమ్స్ ఆసుపత్రికి ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ నరసింహులు, నిజాముద్దీన్, ప్రభాకర్ గౌడ్, బాలకృష్ణ, సునీత, రాజేష్, చంటి, రూప, రంజానాయక్, ఖదీర్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్‌లో కిక్కిరిసిన భక్తులు



హైదరాబాద్: నగరంలోని ఖైరతాబాద్ బడా గణపతి నిమజ్జనం మంగళవారం జరుగనుంది. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ గణపతి దర్శించుకునేందుకు శనివారం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల తాకిడితో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా, ఖైరతాబాద్‌లో బగా గణేష్ దర్శనం భక్తులు బారులు తీరారు. వీకెండ్, నవ రాత్రి ఉత్సవాలు ముగిసే సమయం దగ్గర పడుతుండటంతో గణపతిని దర్శించుకునే వారి సంఖ్య పెరిగింది. శనివారం మధ్యాహ్నం నుంచి గంట గంటకు భక్తుల రద్దీ పెరుగుతూనే ఉంది. భారీ సంఖ్యలో భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. దీంతో, దర్శనానికి వచ్చే భక్తులను కంట్రోల్ చేయడానికి పోలీసులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు.. విగ్రహం వద్ద భక్తుల సంఖ్య పెరగడంతో కేటుగాళ్లు దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే అనేకమంది సెల్ ఫోన్ పోగుట్టుకున్నారని తెలుస్తోంది. బంగారం, పర్సులు, తమ విలువైన వస్తువులు పోయాయని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో దొంగలు సంచరిస్తున్నారని భక్తులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను పోలీసులు హెచ్చరించారు. ఇక, రేపు ఆదివారం కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక, ఖైరతాబాద్ రూట్‌లో వచ్చే మెట్రో సర్వీసులు కూడా ఫుల్ అయిపోయాయి. మెట్రోలో ప్రయాణీకుల రద్దీ పెరిగింది.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707